40) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం. 2747/2009, తేది : 03.11.2009 ప్రకారం **మెసర్స్ సాయి హేమజ ఏరోట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** చెంది వుండి ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పున్నేపల్లి (పి.ఓ.), ఓజిలి (మం.), జ్యోత్స్నలవారి కండ్రిగ (గ్రా.) వద్ద గల విస్తీర్ణం ఎ. 0.05 సెంట్లు, సర్వే నం. 110/6లోని ఆస్తి యావత్తు.
41) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం. 2775/2009, తేది : 03.11.2009 ప్రకారం **మెసర్స్ సాయి హేమజ ఏరోట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** చెంది వుండి ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పున్నేపల్లి (పి.ఓ.), ఓజిలి (మం.), జ్యోత్స్నలవారి కండ్రిగ (గ్రా.) వద్ద గల విస్తీర్ణం ఎ. 0.04 సెంట్లు, సర్వే నం. 110/7లోని ఆస్తి యావత్తు.
42) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం. 2764/2009, తేది : 31.10.2009 ప్రకారం **మెసర్స్ సాయి హేమజ ఏరోట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** చెంది వుండి ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పున్నేపల్లి (పి.ఓ.), ఓజిలి (మం.), జ్యోత్స్నలవారి కండ్రిగ (గ్రా.) వద్ద గల విస్తీర్ణం ఎ. 0.15 సెంట్లు, సర్వే నం. 110/8, విస్తీర్ణం ఎ. 0.08 సెంట్లు, సర్వే నం. 110/9లోని ఆస్తి యావత్తు.
43) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం. 2763/2009, తేది : 02.11.2009 ప్రకారం **మెసర్స్ సాయి హేమజ ఏరోట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** చెంది వుండి ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పున్నేపల్లి (పి.ఓ.), ఓజిలి (మం.), జ్యోత్స్నలవారి కండ్రిగ (గ్రా.) వద్ద గల విస్తీర్ణం ఎ. 0.04 సెంట్లు, సర్వే నం. 110/10, విస్తీర్ణం ఎ. 0.05 సెంట్లు, సర్వే నం. 110/11లోని ఆస్తి యావత్తు.
44) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం. 2987/2009, తేది : 21.11.2009 ప్రకారం **మెసర్స్ సాయి హేమజ ఏరోట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** చెంది వుండి ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పున్నేపల్లి (పి.ఓ.), ఓజిలి (మం.), జ్యోత్స్నలవారి కండ్రిగ (గ్రా.) వద్ద గల విస్తీర్ణం ఎ. 0.04 సెంట్లు, సర్వే నం. 115/11లోని ఆస్తి యావత్తు.
45) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం. 2713/2009, తేది : 31.10.2009 ప్రకారం **మెసర్స్ సాయి హేమజ ఏరోట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** చెంది వుండి ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పున్నేపల్లి (పి.ఓ.), ఓజిలి (మం.), జ్యోత్స్నలవారి కండ్రిగ (గ్రా.) వద్ద గల విస్తీర్ణం ఎ. 0.14 సెంట్లు, సర్వే నం. 115/12లోని ఆస్తి యావత్తు.
46) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం. 2711/2009, తేది : 31.10.2009 ప్రకారం **మెసర్స్ సాయి హేమజ ఏరోట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** చెంది వుండి ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పున్నేపల్లి (పి.ఓ.), ఓజిలి (మం.), జ్యోత్స్నలవారి కండ్రిగ (గ్రా.) వద్ద గల విస్తీర్ణం ఎ. 0.16 సెంట్లు, సర్వే నం. 115/14, విస్తీర్ణం ఎ. 0.13 సెంట్లు, సర్వే నం. 115/13లోని ఆస్తి యావత్తు.
47) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం. 2719/2009, తేది : 31.10.2009 ప్రకారం **మెసర్స్ సాయి హేమజ ఏరోట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** చెంది వుండి ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పున్నేపల్లి (పి.ఓ.), ఓజిలి (మం.), జ్యోత్స్నలవారి కండ్రిగ (గ్రా.) వద్ద గల విస్తీర్ణం ఎ. 0.02 సెంట్లు, సర్వే నం. 115/13లోని ఆస్తి యావత్తు.
48) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం. 2756/2009, తేది : 02.11.2009 ప్రకారం **మెసర్స్ సాయి హేమజ ఏరోట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** చెంది వుండి ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పున్నేపల్లి (పి.ఓ.), ఓజిలి (మం.), జ్యోత్స్నలవారి కండ్రిగ (గ్రా.) వద్ద గల విస్తీర్ణం ఎ. 0.25 సెంట్లు, సర్వే నం. 111/5లోని ఆస్తి యావత్తు.
49) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం. 2819/2009, తేది : 11.11.2009 ప్రకారం **మెసర్స్ సాయి హేమజ ఏరోట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** చెంది వుండి ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పున్నేపల్లి (పి.ఓ.), ఓజిలి (మం.), జ్యోత్స్నలవారి కండ్రిగ (గ్రా.) వద్ద గల విస్తీర్ణం ఎ. 0.14 సెంట్లు, సర్వే నం. 107/3లోని ఆస్తి యావత్తు.

రిజర్వు ధర: రూ.12,13,00,000.00; బయానా: రూ.1,21,30,000.00;
సమయం: ఉ.11.00 గం. నుండి సా.04.00 గం.వరకు. వేలం తేది: 29-05-2024

రిజర్వు ధర మరియు బయానా వివరాలు & వేలం తేది & సమయం:

క్ర.సం.	వేలం వేయబడు ఆస్తి	వేలం తేది & సమయం	రిజర్వు ధర(రూ) అంతకంటే తక్కువకు ఆస్తి విక్రయించబడదు	బయానా (రూ)	బిడ్ పెరుగుదల (రూ)
1.	ఆస్తి నం.1	29-05-2024 ఉ.11.00 గం. నుండి సా.04.00 గం.	8,72,00,000.00	87,20,000.00	1,00,000.00
2.	ఆస్తి నం.2	29-05-2024 ఉ.11.00 గం. నుండి సా.04.00 గం.	12,13,00,000.00	1,21,30,000.00	1,00,000.00

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది : 28-05-2024న సా.05.00 గం. వరకు
ఆస్తి తనిఖీ తేది & సమయం: ముందస్తు అపాయింట్‌మెంట్‌తో 28-05-2024 వరకు ఏ రోజునైనా మ.12.00 గం. నుండి సా.04.00 గం. వరకు.

బయానా చెల్లింపు : కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కోసం https://ibapi.in ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ **(https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp)** వద్ద తమంతట తాము నమోదు కావలెను. బిడ్డర్లరిజిస్ట్రేషన్‌కు కనీసం 3 పని రోజులు తీసుకుంటుంది కాబట్టి బిడ్డర్లు వేలం తేదీకి తగినంత ముందుగా నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్‌ను దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు ఏవైనా స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి శ్రీమతి తేజావత్ శాంత, సెల్ నెం.9966507379 లేదా బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ **మెసర్స్ తిరుమల ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ రికవరి ఏజెన్సీ సెల్ నం.లు 99594 16251, 99487 39933, 040-24062345**ను సంప్రదించగలరు.

గమనిక: ఇ-వేలం తేదీలోగా బకాయిలను తిరిగి పూర్తిగా చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: **a) http://www.sbi.co.in, b) https://ibapi.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయవలెను.

తేది: 04.05.2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్

భద్రత కట్టుదిట్టం

- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు



బందోబస్తుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న పోలీసులు

నెల్లూరు(క్రైమ్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం భద్రతను కట్టుదిట్టం చేసింది. సోమవారం పోలింగ్ కేంద్రాల వద్ద సాధారణ భద్రతతోపాటు అదనంగా కేంద్ర సాయుధ బలగాలను నియమించారు. కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ తోపాటు 30 ఏపీ పోలీస్ యాక్ట్‌ను అమల్లోకి తీసుకొచ్చారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతి ఉన్న వాహనాలు, వ్యక్తులు మాత్రమే పోలింగ్ రోజున తిరిగేందుకు అనుమతించనున్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక డీఎస్పీని ప్రత్యేకాధికారిగా నియమించారు. బృందాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు భద్రతను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా పది షాడో పార్టీలను నియమించారు. వీరు అభ్యర్థుల కదలికలను నిశితంగా పరిశీలించేలా చర్యలు తీసుకున్నారు. సుమారు 4,700 మందికి పైగా సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. వీరు ఆదివారం తమకు కేటాయించిన ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆధీనంలోకి తీసుకోనున్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే వరకు బందోబస్తు విధులు నిర్వహిస్తారు. ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే తెలియజేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులు ఆదేశించారు.

ఆటో బోల్తా.. మహిళా కూలీ మృతి

- ఇద్దరికి తీవ్ర గాయాలు



శ్రీలత మృతదేహం

గుడ్లూరు: కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడి ఓ మహిళ మృతిచెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన గుడ్లూరు – తెట్టు ప్రధాన రహదారిలో తెట్టు – పోట్లూరు గ్రామాల మధ్య శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. కావలి రూరల్ వెంగయ్యగారిపాళెం గ్రామానికి చెందిన పదిమంది మహిళలు మిరపకాయలు కోయడానికి కందుకూరు రూరల్ మండలం మాచవరం గ్రామానికి శనివారం తెల్లవారుజామున ఆటోలో బయలుదేరారు. వాహనం తెట్టు దాటి పోట్లూరుకు సమీపంలోకి వచ్చేసరికి అడవి పందుల గుంపు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చింది. దీంతో ఆటో వాటిని ఢీకొని బోల్తా పడింది. కూలీలు రోడ్డుపై పడ్డారు. కోరా శ్రీలత (24), కోరా సంపూర్ణ, కోరా అశ్విని తీవ్రంగా గాయపడడంతో వారిని 108 అంబులెన్స్‌లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. శ్రీలతను వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. ప్రమాద స్థలాన్ని ఎస్సై లక్ష్మణరావు పరిశీలించారు. అశ్విని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మద్యం విక్రయాలకు బ్రేక్



మద్యం దుకాణానికి సీల్ వేయిస్తున్న ఇన్‌స్పెక్టర్ రేఖ

నెల్లూరు(క్రైమ్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం విక్రయాలకు బ్రేక్ పడింది. శనివారం సాయంత్రం జిల్లాలోని ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు సీల్ వేశారు. ఈనెల 13వ తేదీ పోలింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం దుకాణాలు, బార్లు తెరుచుకుంటాయి. ఇదిలా ఉండగా రెండు రోజులపాటు దుకాణాలు ఉండవని తెలుసుకున్న మందుబాబులు శనివారం ఉదయం నుంచే ప్రభుత్వ దుకాణాల వద్ద పెద్ద ఎత్తున బారులు తీరారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వరరెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి దుకాణాలను మూసివేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు సాగించినా, నిల్వలు ఉంచినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

తెలుగు తమ్ముళ్ల అడ్డదారులు

- నగదు పంపిణీ చేస్తూ పట్టుబడిన టీడీపీ కార్యకర్త

పొదలకూరు: ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు పట్టణంలోని కాకాణి నగర్లో నగదు పంపిణీ చేస్తూ తెలుగుదేశం కార్యకర్త ఒకరు పోలీసులకు పట్టుబడ్డాడు. ఎస్సై రామకృష్ణ కథనం మేరకు.. స్థానిక కాకాణి నగర్లో నివాసం ఉంటున్న రాపూరు బాబు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు శనివారం నగదు పంపిణీ చేస్తుండగా పోలీసులకు సమాచా రం అందడంతో వెంటనే ఎస్సై సిబ్బందిని పంపి అతడిని అదుపులోకి తీసుకున్నారు. రూ.50 వేలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. టైలర్స్ కాలనీలో టీడీపీకి చెందిన మరో వ్యక్తి నగదు పంపిణీ చేస్తూ పట్టుబడ్డాడు. అతడి నుంచి కూడా పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.


నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 157
లేయర్ (లైవ్)	: 105
బ్రాయిలర్ చికెన్	: 274
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 304
లేయర్ చికెన్	: 178



నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి	: రూ.100
సన్నవి	: రూ.40
పండ్లు	: రూ.30



నా మార్క్ అభివృద్ధి చూపిస్తా

- కోటంరెడ్డి ప్రభుత్వ భూ ఆక్రమణలపై విచారణ జరిపిస్తా
- అరాచక శక్తుల ఆట కట్టిస్తా
- మా ప్రభుత్వ సంక్షేమంతో వార్ వన్‌సైడ్
- 'సాక్షి'తో నెల్లూరురూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

➤ రాష్ట్రంలోనే నెల్లూరు రూరల్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా



నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెప్పడానికి ప్రత్యేకత అంటూ ఏమీ లేదు. నెల్లూరు నగరంలో అంతర్భాగంగా కొంత, చుట్టు పక్కల విస్తరించిన గ్రామాలే ఈ నియోజకవర్గ స్వరూపం. రైతులు, విద్యావంతులు, వ్యాపారులు, పేదలు, మధ్య తరగతి ప్రజలు సమ్మిళితంగా ఉండే నియోజకవర్గం అభివృద్ధి స్వర్గధామంగా మార్చే అవకాశం ఉంది. ఈ నియోజకవర్గం ఆవిర్భావం నుంచి వైఎస్సార్ కుటుంబానికి అడ్డాగా ఉంది. ఈ దఫా ఎన్నికల్లోనూ విజయం నాదే అంటున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డితో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రశ్న: మీరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నెల్లూరు రూరల్ నుంచి బరిలో నిలిచారు. మీ ప్రత్యర్థి కోటంరెడ్డి నాదే విజయం అంటున్నారు? మీ విజయంపై మీకెంత నమ్మకం ఉంది.

జవాబు: నెల్లూరు రూరల్ అనేది వైఎస్సార్‌సీపీకి బలమైన నియోజకవర్గం. మా ప్రభుత్వం ఐదేళ్లలో ప్రతి కుటుంబానికి ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చింది. తద్వారా ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడింది. సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలే మాకు అండ. కోటంరెడ్డి అరాచకాలే ఆయన్ను ఓడిస్తాయి. కోటంరెడ్డి మా పార్టీ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా పోటీ చేస్తే.. నేను నెల్లూరు ఎంపీగా పోటీ చేశాను. ఆయనకంటే నాకే ఐదు వేల ఓట్లు అత్యధికంగా వచ్చాయి. ఈ దఫా ఎమ్మెల్యే అభ్యర్థి నేనే కాబట్టి గతంలో వచ్చిన మెజార్టీ కంటే అత్యధికంగా పెరిగే అవకాశం ఉంది.

ప్రశ్న: మీరు గెలిస్తే నెల్లూరు రూరల్ అభివృద్ధికి మీకున్న ప్రణాళిక ఏమిటి?

జవాబు: నెల్లూరు రూరల్‌ను అభివృద్ధి పరంగా స్వర్గధామం చేసేందుకు చాలా అవకాశాలు ఉన్నాయి. అయితే ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి అరాచకాలు, దౌర్జన్యాలు, బెదిరింపులతో అభివృద్ధిని సర్వనాశనం చేశాడు. నేను గెలిస్తే.. రింగ్‌రోడ్డు నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తాను. ఈ రోడ్డుతో నియోజకవర్గ రూపురేఖలే మారిపోతాయి. ఇప్పటికే డీపీఆర్ కూడా పూర్తయింది. స్వర్ణాల చెరువును టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తాను. ఆమంచర్లలో ఇండస్ట్రియల్ ఎస్టేట్, పొట్టేపాళెం కలుజు వద్ద బ్రిడ్జి నిర్మాణం, మొగళ్లపాళెంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తాను. గత 9 నెలల్లో నేను ప్రారంభించిన, చేస్తున్న అభివృద్ధి పెండింగ్ పనులు పూర్తి చేస్తాను. నెల్లూరు రూరల్‌లో నా మార్క్ అభివృద్ధి చూపిస్తాను.

> **ప్రశ్న: ఈ నియోజకవర్గంపై మీకున్న అవగాహన ఏమిటి?**
>
> **జవాబు:** నేను నెల్లూరు రూరల్ ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి నియోజకవర్గంలో విస్తృతంగా తిరిగాను. ప్రజలతో మమేకమై ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రధానంగా నెల్లూరు నగరంలో అంతర్భాగంగా ఉన్న విస్తరణ ప్రాంతాల్లో కోటంరెడ్డి సోదరులు అక్రమాలు, భూ ఆక్రమణలు, ఇసుక దందాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్నాను. ఇప్పటికే ఇలాంటి అరాచకశక్తులను కట్టడి చేశాను. ఎన్నికల అనంతరం కూడా ఎటువంటి అరాచకాలు, దౌర్జన్యాలకు తావు లేకుండా చేస్తాను.

ప్రశ్న: మీ ప్రత్యర్థి కోటంరెడ్డి ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా కబ్జాలు చేశారనే విమర్శలు ఉన్నాయి. ఆ భూములు పరిస్థితి ఏమిటి?

జవాబు: వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించి విచారణ జరిపి స్వాధీనం చేసుకుంటాం. ఇందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడే ప్రసక్తే లేదు. ప్రభుత్వ ఆస్తులకు భద్రత కల్పిస్తాం.

ప్రశ్న: కరోనా సమయంలో నెల్లూరుకు ఏమీ చేయలేదని ప్రతిపక్ష నేత కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మీపై విమర్శలకు మీ సమాధానం?

జవాబు: ఆయనలా కరోనా పేరు చెప్పి కూరగాయల వ్యాపారస్తుల నుంచి కూరగాయలు బలవంతంగా తీసుకుని పంపిణీ చేయలేదు. ఆక్సిజన్ వంటి సదుపాయాల కల్పనకు నెల్లూరు కలెక్టర్‌కు రూ.20 లక్షలు చెక్‌ను అందజేశాను. మరో రూ.20 లక్షలు ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి రాలేని వారికి వారి సొంత ఊర్లకు చేరేందుకు నా వంతు సహాయం చేశాను. నేను ఒకరికి సాయపడేవాడినే కానీ.. వారిలా ఆ పేరు.. ఈ పేరు చెప్పి దోచుకోలేదు.

ప్రశ్న: నియోజకవర్గంలో మీ పార్టీలో భారీగా టీడీపీ కేడర్ చేరింది.. వారికి ఏ విధమైన ప్రాధాన్యత ఇస్తారు?

జవాబు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన వారు భారీగా పార్టీలో చేరారు. పార్టీ వారికి అండగా ఉంటుంది. వైఎస్సార్‌సీపీలోని సీనియర్ నాయకులు, కొత్తగా చేరిన వారిని సమన్వయ పరిచి ముందుకు తీసుకెళ్తాను. రానున్న రోజుల్లో రూరల్ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలాన్ని మరింత పెంచుతాను.

ప్రశ్న: మీరు ఎన్నికల తర్వాత జిల్లాలో ఉండరని కోటంరెడ్డి ప్రచారం చేస్తున్నారే?

జవాబు: గత 25 ఏళ్లుగా నెల్లూరులోనే ఉంటున్నాను. నా రాజకీయ జీవితం నెల్లూరుతో ముడిపడి ఉంది. నెల్లూరు ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నాను. నాపై ఆరోపణలు చేయడానికి ఎలాంటి అవకాశాలు లేకపోవడంతో ఈ రకంగా నాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు నాపై ఏ విధమైన నమ్మకం ఉందో పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా నాకు వచ్చిన మెజార్టీనే స్పష్టం చేస్తోంది.

ప్రశ్న: గెలుపునకు మీకున్న బలం ఏమిటి?

జవాబు: ప్రజల పట్ల ప్రభుత్వం జవాబుదారీతనంగా పని చేస్తోంది. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్యం పరంగా తీసుకువస్తున్న సంస్కరణలు సామాన్య ప్రజలను ఆలోచింప చేస్తున్నాయి. చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదు. ఇదే నా గెలుపునకు బలం చేకూర్చే అంశాలని నమ్ముతున్నాను.

ప్రశ్న: పోలింగ్‌కు ఒక్క రోజే ఉంది. ఈ నియోజకవర్గ ప్రజలకు మీరేమి చెబుతారు?

జవాబు: నేనొక్కటే చెబుతాను. ప్రజలకు ఏ ప్రభుత్వంలో మేలు జరిగిందో గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడాను గమనించి ఓట్లు వేయాలని కోరుతున్నాను. కోటంరెడ్డి మనోడని, డబ్బులిచ్చాడని ప్రలోభ పడొద్దు. ఎవరిచ్చినా ఒకటి.. రెండు రోజుల్లో ఖర్చయిపోతాయి. ఐదేళ్ల మీ సంక్షేమాన్ని, అభివృద్ధిని చూసే వారికి ఓటు వేయమని ప్రార్థిస్తున్నాను. చంద్రబాబు అనే వ్యక్తికి పొరపాటున ఓటేస్తే ఇప్పుడు మీకొచ్చే ఏ పథకం రాదు. ఆయన చెప్పిన పథకాలు ఇవ్వడు. ఈ ఎన్నికలు మీ భవిష్యత్‌ను నిర్దేశించేవి. కాబట్టి మోసపూరిత హామీలను నమ్మవద్దు.

సంక్షేమ పాలన వైపే ఓటరు తీర్పు

- అభివృద్ధి, సంక్షేమాన్ని పెద్ద ఎత్తున చేశాం
- నియోజకవర్గంలో మౌలిక వసతులకు పెద్దపీట
- రామాయపట్నం పోర్టుతో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం
- పారిశ్రామికంగా అభివృద్ధికి ప్రణాళిక
- మళ్లీ వైఎస్సార్‌సీపీ గెలిస్తేనే ఇవి సాకారం
- అందుకే వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం
- 'సాక్షి'తో బుర్రా మధుసూదన్ యాదవ్



కందుకూరు: జిల్లా రాజకీయ యవనికపై కందుకూరుకు విశిష్టత స్థానం ఉంది. ప్రజా చైతన్యం ఉన్న నియోజకవర్గంగా చెప్పొచ్చు. ఈ నియోజకవర్గంలో రెండు సామాజిక వర్గాలే ఆధిపత్యం చెలాయించినా.. రెడ్డి సామాజిక వర్గందే పైచేయిగా నిలిచింది. మరో కమ్మ సామాజికవర్గం గత రెండు ఎన్నికలకు ముందే రాజకీయాల నుంచి తప్పుకుంది. అలాంటి చరిత్రను తిరగరాస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాహోసపేతమైన నిర్ణయం తీసుకున్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ మొదటిసారి ఓ బీసీ అభ్యర్థిని బరిలోకి దింపారు. వైఎస్సార్‌సీపీకి ప్రత్యర్థిగా టీడీపీ కమ్మ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని నిలబెట్టింది. అయితే ఈ కొత్తతరం రాజకీయాల్లో ఎవరిది పైచేయి అవుతుందో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే తమ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమకు స్టార్ క్యాంపెయనర్లు అని, ఆ ప్రజలు ఆశీస్సులతో పాటు పెద్దలు మానుగుంట మహీదర్‌రెడ్డి అండదండలతో మరోసారి కందుకూరులో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయబోతున్నామని చెబుతున్న ఆ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్‌తో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రశ్న: కందుకూరులో మీ పార్టీనే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.. మిమ్మల్నే ప్రజలు ఎందుకు గెలిపిస్తారు?

జవాబు: మా ప్రభుత్వం గడిచిన ఐదేళ్లల్లో ప్రతి కుటుంబానికి రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించింది. ఆ కుటుంబాలు ఈ చిన్నపాటి సాయంతో ఆర్థికంగా ఎదిగేందుకు బాటలు వేసుకున్నారు. ఒక సంక్షేమంతోనే కాకుండా మా పెద్దాయన మానుగుంట మహీదర్‌రెడ్డి ప్రజలకు కష్టనష్టాల్లో అండగా నిలిచారు. మరో వైపు అభివృద్ధిని చేసి చూపించారు. కాబట్టే ఇన్నాళ్లు కూడా ఆ కుటుంబాన్ని ప్రజలు ఆదరించారు. ఇప్పుడు ఆ కుటుంబం ఆశీస్సులతోనే నేను బరిలో నిలబడ్డాను. ఆయన మార్గదర్శకత్వంలోనే ఎన్నికల బరిలో నిలిచాను. మహీధర్‌రెడ్డితో పాటు ఆయన అభిమానులు మొత్తం నాకు అండగా ఉంటున్నారు. మహీధర్‌రెడ్డి అందిస్తున్న సహకారంతో విజయంపై ధీమాగా ఉన్నాను.

ప్రశ్న: ఈ ఐదేళ్లలో ప్రభుత్వ పాలనపై ప్రజా స్పందన ఏ విధంగా ఉంది? ప్రజలు ఏమంటున్నారు?

జవాబు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనపై ప్రజలు నూటికి నూరు శాతం చాలా సంతోషంగా ఉన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల సంక్షేమ పథకాలతో తమ జీవితాలు మారాయనే అభిప్రాయాన్ని ప్రతి ఒక్కరూ వ్యక్తం చేశారు. పాఠశాలల రూపురేఖలు మార్చడం, వైద్య రంగానికి పెద్దపీట వేసి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం వంటివి బాగా ఉపయోగపడ్డాయి. సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా సేవలను ప్రతి ఇంటికి అందించారు. చేయూత, ఆసరా వంటి పథకాల ద్వారా మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. రైతు భరోసా పథకం, ఆర్బీకేల ద్వారా రైతులకు సకాలంలో అన్ని రకాల సేవలు అందుతున్నాయి. ఇటువంటి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ప్రభుత్వంపై ప్రజల ఎంతో సానుకూలతతో ఉన్నారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు.

ప్రశ్న: కనిగిరి ఎమ్మెల్యేగా అవినీతికి పాల్పడడం వల్లే మిమ్మల్ని కందుకూరుకు మార్చారని ప్రతిపక్షాలు పదేపదే విమర్శలు చేస్తున్నాయి. మీ సమాధానం ఏంటి?

జవాబు: 2012–14 మధ్య కాలంలో నేను కందుకూరు నుంచే పోటీ చేసేందుకు ప్రయత్నం చేశాను. అయితే అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా నేను కనిగిరి నుంచి పోటీ చేయాల్సి వచ్చింది. అయినా కందుకూరు ప్రజలతో, ఇక్కడి నాయకులతో నాకు విస్తృతమైన సంబంధాలున్నాయి. ఒక పక్క బీసీ నినాదంతో పాటు, మరో పక్క కందుకూరుతో నాకు ఉన్న అనుబంధాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి నన్ను కందుకూరు నుంచి పోటీ చేయాలని ఆదేశించారు. టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కావాలనే నాపై అవినీతి దుష్ప్రచారం చేస్తున్నారు. ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కాని పరిస్థితి. అధికారంలోకి రాక ముందే.. మేము అధికారంలోకి వస్తున్నాం, మీ అంతు చూస్తామంటూ అప్పుడే హెచ్చరికలు కూడా చేస్తూ పాత రోజులను గుర్తు చేస్తున్నారు. నాగేశ్వరరావు గెలిస్తే ఏమవుతుందోననే ఆందోళనలో కందుకూరు ప్రజలు ఉన్నారు. నాగేశ్వరరావు వంటి వ్యక్తిని గెలిపించేందుకు కందుకూరు ప్రజలు సిద్ధంగా లేరు.

> **ప్రశ్న: మరి కొన్ని గంట్లో పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు మీరిచ్చే సందేశం?**
>
> జ: కందుకూరు నియోజకవర్గ ప్రజలు తెలివైన వారు, విజ్ఞులు. ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలో వారి తెలుసు. ధర్మంగా న్యాయబద్ధమైన పాలన అందించిన వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటారనే భావిస్తున్నాను. నేను వచ్చి రెండున్నర నెలలే అయినా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మద్దతు ప్రకటించారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు నన్ను అక్కున చేర్చుకుని ఆదరించారు, వారి అభిమానం మర్చిపోలేను. ఇప్పటికే మా పార్టీని, నన్ను ఆదరించే వారితో పాటు మిగతా వారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఎన్నికలు మీ భవిష్యత్‌ను నిర్దేశించే ఎన్నికలు. మీరు మా పార్టీకి గతంలో ఓటు వేయకపోయినా.. మీకు జరిగిన మేలును గుర్తు చేసుకోమని కోరుతున్నాను. ఈ ఐదేళ్లలో అందిన సంక్షేమం కంటే అధికంగా జగనన్న ప్రభుత్వం అందిస్తుంది. చంద్రబాబు అధికారం కోసమే హామీలనే విషయాన్ని మీకు ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదని తెలియజేస్తున్నాను.

ప్రశ్న: మీరు మీ సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇస్తారని, మిగిలిన వర్గాలను పట్టించుకోరనే విమర్శలపై..?

జవాబు: అవి కేవలం టీడీపీ చేసే ఆరోపణలు మాత్రమే. నా మీద, మా పార్టీ మీద, ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్న మానుగుంట మహీదర్‌రెడ్డిపైన విమర్శలు చేయడానికి ఎలాంటి అవకాశాలు లేకపోవడంతో ఇలాంటి కుల రాజకీయాలను తెరపైకి తెచ్చి ప్రచారం చేస్తున్నారు. ఇలా చేయడం ఆ పార్టీ అధినేత నుంచి వీరికి అబ్బిన అలవాటు. వాటి గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కనిగిరి ఎమ్మెల్యేగా ముస్లిం వర్గానికి చెందిన గఫూర్‌ను మున్సిపల్ చైర్మన్‌ని, ఎస్సీ వర్గానికి చెందిన సాల్మన్‌ను మార్కెట్ యార్డు చైర్మన్‌గా చేశాను. అన్ని సామాజిక వర్గాలు నాకు అండగా ఉంటున్నాయి. టీడీపీ చేసే ఇటువంటి చెత్త విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు.

ప్రశ్న: కందుకూరు అభివృద్ధికి మీ ప్రణాళిక ఏ విధంగా ఉంది?

జవాబు: కందుకూరు మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా. సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేయాల్సి ఉంది. ఇక రామాయపట్నం పోర్టును త్వరితగతిన పూర్తి చేసి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాను. 8 వేల ఎకరాల్లో సోలార్ ప్యానల్ పరిశ్రమ ఏర్పాటు, పారిశ్రామికవాడ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఉంటుంది. రాళ్లపాడు ప్రాజెక్ట్ ఎడమ కాల్వ పనులు చేపట్టడంతో పాటు, ప్రాజెక్టు అభివృద్ధికి చర్యలు తీసుకుంటాను. వెలిగొండ ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు 1.5 టీఎంసీల నీటిని కేటాయించారు. ఆ పనులు పూర్తి చేసి నీటిని తీసుకు రాగలిగితే రైతాంగానికి నీటి సమస్య లేకుండా పోతుంది. ఇలాంటి ప్రాధాన్యత పనులతో పాటు, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు నా వంతు కృషి తప్పకుండా చేస్తానని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇస్తున్నాను.



హ్యాట్రిక్ విజయం వైఎస్సార్‌సీపీదే

- సంక్షేమ పథకాలే మా విజయానికి బాట
- మేకపాటి కుటుంబంతోనే ఆత్మకూరు అభివృద్ధి
- రానున్న ఐదేళ్లలో యువతకు ఉద్యోగావకాశాలు
- ప్రభుత్వ నిధులకు తోడు ఏడీఎఫ్ నిధులు జోడించి అభివృద్ధి
- ప్రజల అభివృద్ధి, సంక్షేమమే మా అంతిమ లక్ష్యం
- 'సాక్షి'తో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఆత్మకూరు: జిల్లాలో ఆత్మకూరు నియోజకవర్గ ఓటర్లు విలక్షణమైన తీర్పునివ్వడంలో విజ్ఞత చూపుతారు. ఉద్దండులను సైతం ఎన్నికల్లో మట్టి కరిపించిన చరిత్ర ఆత్మకూరుది. ఇక్కడి నుంచి చట్టసభలకు వెళ్లిన ఎంతో మంది రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగారు. ఆత్మకూరు వ్యవసాయాధారిత మెట్ట ప్రాంతం. నియోజకవర్గ సిగలో జిల్లాకే జలనిధి అయిన సోమశిల ఉన్నప్పటికీ దశాబ్దాలుగా అధికారిక ఆయకట్టు స్థిరీకరణ లేక మెట్ట ప్రాంతంగానే మిగిలిపోయింది. అటువంటి మెట్ట ప్రాంతం దివంగత గౌతమ్‌రెడ్డి కృషి ఫలితంగా వ్యవసాయం, పారిశ్రామికంగా సస్యశ్యామలం దిశగా అడుగులు పడింది. ఈ నియోజకవర్గం నుంచి ఎందరో ఉన్నత స్థానాలను అందుకున్నప్పటికీ ఆత్మకూరు చరిత్రను మార్చిన మేకపాటి కుటుంబానికి ప్రజలు వరుసగా అండగా నిలిచారు. ఎవరెంత మంది పోటీ పడినా.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి మా విజయానికి దోహదపడుతాయని, ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే మాదే అంతిమ విజయం అవుతుందంటున్న ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డితో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రశ్న: కంపెనీల మేనేజ్‌మెంట్ ఫీల్డ్ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన మీరు ఇందులో ఇమడగలిగారా?

జవాబు: నాకు రాజకీయాలు కొత్త కాదు. మా కుటుంబం 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంది. నాన్న రాజమోహన్‌రెడ్డి 1985లో ఎమ్మెల్యేగా ఉదయగిరి నుంచి గెలుపొందారు. నరసరావుపేట, నెల్లూరు ఎంపీగా ఎన్నికయ్యారు. నా సోదరుడు దివంగత మేకపాటి గౌతమ్‌రెడ్డి 2014, 2019 ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అన్న మంత్రిగా పనిచేశారు. మా బాబాయి ఉదయగిరి నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. మా కుటుంబానికి ఈరెండు నియోజకవర్గాల్లో మంచి పరిచయాలు, బంధుత్వం, ప్రజలతో మమేకం, ఇవన్నీ నేను రాజకీయ ప్రస్థానంలో త్వరగానే ఇమిడిపోవడానికి దోహదపడ్డాయి.

ప్రశ్న: మెట్ట ప్రాంతం ఆత్మకూరు అభివృద్ధిలో మీ పాత్ర ఏమిటి?

జవాబు: నా సోదరుడు గౌతమ్‌రెడ్డి ఆత్మకూరును సస్యశ్యామలం చేశారు. ఆత్మకూరు మెట్ట ప్రాంతం. ఈ నియోజకవర్గంలోనే సోమశిల జలాశయం ఉంది. అయితే కొంత భాగం మాత్రమే ఆయకట్టు స్థిరీకరణగా ఉంది. మిగతా వ్యవసాయ భూములకు మిగులు జలాలు ఉంటేనే సాగునీరు అందే పరిస్థితి. దశాబ్దాలుగా సోకాల్డ్ లీడర్లు పట్టించుకోలేదు. నా సోదరుడు తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక.. అప్పటి టీడీపీ ప్రభుత్వంతో పోరాడి దాదాపు 60 వేల ఎకరాలను ఆయకట్టు స్థిరీకరణ కిందకు చేర్చారు. ఈ రోజు ఆత్మకూరు డెల్టా ప్రాంతంగా అవతరించింది. నా సోదరుడు నారంపేటలో 178 ఎకరాల్లో ఇండస్ట్రియల్ హబ్‌ను తీసుకువచ్చారు. అది నిర్మాణంలో ఉండగానే కాలం చేయడం, పరిస్థితుల ప్రభావంతో ఇక్కడికి రావాల్సిన పరిశ్రమలు సమీప ఇండస్ట్రియల్ ప్రాంతానికి వెళ్లిపోయాయి. అన్న తర్వాత నేను వచ్చాక నియోజకవర్గ పరిధిలో 80 వేల ఎకరాలను రెగ్యులర్ చేయించి రైతులకు హక్కులతో అందజేయడం జరిగింది. మూడు మార్లు జాబ్ మేళాలు నిర్వహించి ఆరు వేల మందికి వారి సామర్థ్యానికి తగ్గ ఉద్యోగాలు అందించడంలో కృషి చేశాను. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించేలా కృషి చేశా. ఇది ఎంతో సంతృప్తినిచ్చింది. రానున్న ఐదేళ్లలో పెద్ద ఫ్యాక్టరీలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు కచ్చితంగా సొంత ప్రాంతంలోనే ఉద్యోగాలు వచ్చేలా చేయిస్తా. ఇందుకోసం పూర్తి ప్రణాళిక సిద్ధమైంది. త్వరలోనే అమలువుతుంది. మన నియోజకవర్గానికి సమీపంలోనే బద్వేల్‌లో ఉన్న ప్లైవుడ్ పరిశ్రమలోనూ మన ప్రాంతం వారికి అర్హతలు బట్టి ఉద్యోగాలు లభిస్తున్నాయి.

ప్రశ్న: నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు ఏమి రూపొందించారు?

జవాబు: ఆత్మకూరు నియోజకవర్గంలో 135 పంచాయతీలు, ప్లస్ 23 మున్సిపల్ వార్డులకు విడివిడిగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాం. కొన్ని కామన్ సమస్యలు ఒకేసారి పరిష్కారం అయ్యేలా చేయనున్నాం. ఈ ప్రత్యేక ప్రణాళిక అమలుకు ప్రభుత్వ నిధులకు తోడు ఏడీఎఫ్ నిధులు జోడించి త్వరలోనే పనులు ప్రారంభించనున్నాం. జరగాల్సిన పనులు గురించి ఇప్పటికే ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించడంతో ప్రణాళిక రూపొందించడం సులభమైంది. ఇప్పటికే ప్రణాళికలో భాగంగా సంగం, ఏఎస్‌పేట, అనంతసాగరంలో బస్టాండ్ భవనాల రూపకల్పనకు సిద్ధమయ్యాం. సంగంలో ఐటీఐ ఏర్పాటు జరిగింది. అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంపూర్ణ సహకారం ఇస్తున్నారు. అయితే పూర్తిగా ప్రభుత్వం మీదనే ఆధారపడకుండా ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు చేసి ఉత్సాహవంతులు, దాతల సహకారం కోరుతూ ప్రత్యేక ఫ్లాట్‌ఫాం ఏర్పరిచి వెబ్‌సైట్‌లో పెట్టాం. దీంతో ఏడీఎఫ్‌కు నిధులు అందుతున్నాయి. అయితే నేరుగా దాతలతోనే కావాల్సిన చోట అభివృద్ధి పనులు చేయించేలా చూడడంతో నిధులు సద్వినియోగం అవుతున్నాయి. ఏడీఎఫ్‌కు మంచి పేరు వచ్చింది. ఉదాహరణకు ఆత్మకూరు, మర్రిపాడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ఏర్పాటు, సంగంలో ఐటీఐ కళాశాల ఏర్పాటు జరిగింది. ఏడీఎఫ్ ద్వారా రైతుల కోసం క్రాప్ ప్లాన్ అమలు చేయనున్నాం. ఆయా మండలాల్లో అందే వనరుల ఆధారంగా పంటలను వేయడం, రైతులు అధిక ఆదాయం పొందేలా ప్రణాళికలు రూపొందించాం.

ప్రశ్న: నూతన రైల్వేలైన్ ఏర్పాటుకు మీరు శ్రద్ధ చూపడం లేదన్న అపవాదు ఉంది? నిజమేనా?

జవాబు: ఈ రైల్వే లైన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ప్రాజెక్ట్. ఇందుకు భూసేకరణ జరుగుతోంది. ఈ నియోజకవర్గంలో మూడు మండలాల్లో సేకరణ పూర్తయింది. అయితే కొన్ని చోట్ల అలైన్‌మెంట్ మార్చాలని, స్థానిక గ్రామాల ప్రజలు అర్జీలు ఇవ్వడంతో పనులు ఆలస్యమవుతున్నాయి. వాటిని రైల్వే శాఖకు అందజేయడం జరిగింది. త్వరలోనే పనులు సజావుగా సాగుతాయి.

ప్రశ్న: ప్రస్తుతం ఎన్నికల సమయంలో మీ పార్టీ నుంచి చాలా మంది లీడర్లు టీడీపీలోకి వెళ్లిపోయారు. ఇది మీ పార్టీకి నష్టం చేకూర్చుతుందా?

జవాబు: ఇలాంటి నాయకులు ఎంత మంది వెళ్లిపోయినా మా పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే ప్రజలు మా పక్షం ఉన్నారు. ఈ రోజు పార్టీని వీడిన వారందరూ గత ఎన్నికల నాటికి మా పార్టీలో లేరు. వీరు లేకుండానే మా పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిచింది. మా ప్రభుత్వం ఐదేళ్లలో ఎన్నో సంక్షే మ పథకాల ద్వారా, పరిపాలనా విధానంలో తెచ్చిన మార్పులతో వేలాది మంది రైతులకు మేలు జరిగింది. దీంతో ప్రజలందరూ ఏకపక్షంగా మమ్మల్ని ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారు. మా పార్టీ అధికారంలోకి రాగానే బెల్లం చుట్టు ఈగలు చేరినట్లు చేరారు. ఇప్పుడు అవలి వ్యక్తి లక్షల్లో ప్యాకేజీలు ఇవ్వడంతో వెళ్లిపోయారు. సంతలో పశువుల్లా బేరమాడి వారిని కొనుగోలు చేసిన టీడీపీ నాయకులకు నిన్న (నాగలవెలటూరు సంఘటన) ఉదంతం చెంప పెట్టులాంటిది. ఏదో సామెత చెప్పినట్లు మనం ఏ విత్తనాలు చల్లితే అదే పంట వస్తుందన్నట్లుగా బెదిరింపులతో పార్టీలోకి వ్యక్తులను చేర్చుకుంటే వారే తిరగబడతారు. ప్రలోభాలకు గురైన వారి భవిష్యత్ చీకటి మయమే.

ప్రశ్న: ఎన్నికల్లో మీ ప్రత్యర్థి ఆనం 80 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబమని, మాతో మీరు పోటీయా అంటున్నారు?

జవాబు: ఇన్నాళ్లు కూడా ఆ ఇంటి పేరు చెప్పుకుని రాజకీయం చేసిన ఆయనతో మాతో పోటీ ఏమిటి. గెలిచే సత్తా లేక.. అందుకేనా లీడర్లను సంతలో పశువుల్లా కొనేసింది. బ్రాండ్ కాదు.. ప్రజలకు నిస్వార్థంగా ఎవరు మేలు చేశారో వారికి తెలుసుకాబట్టే మా అన్నను రెండు సార్లు అత్యధిక మెజార్టీతో ఆత్మకూరు ప్రజలు గెలిపించారు. అన్న తర్వాత నన్ను కూడా అన్నకంటే మిన్నగా మెజార్టీ ఇచ్చి గెలిపించారు. ఇంటి పేరు చరిత్ర చెప్పి.. ప్రజల ఓట్లతో అందలం ఎక్కి.. తాను ఎదిగాడే కానీ.. తనను గెలిపించిన ఆత్మకూరు ప్రాంతం అభివృద్ధికి ఎందుకు కృషి చేయలేదు. ఆ హాస్పిటల్ నేను తెచ్చా.. ఆ కళాశాల తెచ్చా అంటూ గొప్పలు చెప్పుకోవడం కాదు.. అవి రాష్ట్రాభివృద్ధిలో భాగంగా వచ్చినవే. ఆయనేమి పోరాడి తెచ్చినవి కాదు.. ఒక విషయం చూడండి.. సోమశిల హైలెవల్ కెనాల్ శంకుస్థాపన జరిగిందే 2008లో, దాని కోసం పోరాటం చేసింది నా తండ్రి రాజమోహన్‌రెడ్డి. అయితే.. దాన్ని కూడా ఆయన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేశారంటే ఇంత కన్నా నీచం ఇంకొటి ఉండదు. మర్రిపాడు మండలం కృష్ణాపురంలోని నవోదయ పాఠశాల జిల్లాకే తలమానికం. ఈ పాఠశాల నిర్మాణానికి మా సొంత భూమిని ఇచ్చాము. మీరేం చేశారో చెప్పగలరా?.. బ్రాండ్.. బ్రాండ్ అంటూ గొప్పలు కాదు.. సేవ ముఖ్యం.

> **ప్రశ్న: దివంగత గౌతమ్‌రెడ్డితో పోలిస్తే మీరు నిర్ణయాలు తీసుకోవడంలో కాస్త ఆలస్యం చేస్తారని, ప్రతిదానికి తండ్రిపై ఆధారపడి, ఆయన సూచనల మేరకు సాగుతారని అంటున్నారు. ఇది నిజమేనా?**
>
> **జవాబు:** నేను ప్రత్యక్ష రాజకీయాలకు కొత్త.. ఉన్నపళంగా క్షేత్ర స్థాయి రాజకీయాలను కొనసాగించాల్సిన పరిస్థితిలో వచ్చాను. రాజకీయాలంటే హోదా కాదు.. ప్రజల భవిష్యత్. ఎప్పటికప్పుడు కొత్త సవాళ్లు ఎదురవుతుంటాయి. ఏ నిర్ణయం తీసుకుంటే.. ఏమవుతుందనేది అనుభవజ్ఞులైన నా తండ్రి సలహాలు తీసుకోవడంలో తప్పు లేదు కదా?. అన్నింటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలి. ఓ కుటుంబంలో వరుసగా రాజకీయాల్లోకి వస్తే ముందుండే వ్యక్తులతో పోల్చడం సహజం. రాజకీయాల్లోకి వచ్చిన తొలి రోజుల్లో రెండు నెలలు నిదానంగా ఉన్న విషయం నిజమే. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. గౌతమన్న ఆశయాల మేరకు నియోజకవర్గ అభివృద్ధిలో పోటీ పడుతూ పనిచేస్తున్నాను.

> **ప్రశ్న: పోలింగ్‌కు కొన్ని గంటలు మాత్రమే సమయం ఉంది.. ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే సందేశం?**
>
> **జవాబు:** ఈ ఎన్నికలు నన్ను గెలిపించడానికో.. ఇంకొకరిని గెలిపించడానికో కాదు. ప్రజలు భవిష్యత్తును మార్చే ఎన్నికలు. గడిచిన ఐదేళ్లలో ప్రతి కుటుంబానికి ఈ ప్రభుత్వం ఎంతో సంక్షేమాన్ని అందించింది. మళ్లీ ఈ ప్రభుత్వం వస్తేనే అంతకు మించిన సంక్షేమం, అభివృద్ధి జరుగుతోంది.ప్రధానంగా నియోజకవర్గంలో ప్రజల అభివృద్ధికి పాటు పడిన వ్యక్తులు ఎవరు, ద్రోహులు ఎవరో గుర్తించి, వారికి అండగా నిలబడాలని, ఆ పార్టీని గెలిపించాలని ప్రతి ఒక్కరికి పేరు పేరున విజ్ఞప్తి చేస్తున్నాను. మా కుటుంబం ఆత్మకూరు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి నిస్వార్థంగా పని చేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.